# జిల్లా సమగ్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ప్రకటించాలి



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 11, మార్చి 2024




# నేడు భద్రాద్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- మణుగూరు లో ప్రజాదీవెన బహిరంగ సభ
- 6 గ్యారెంటీ పథకాలతో ప్రజల్లో ఆదరణ
- తొలిసారి వొస్తుండడంతో ఉత్సాహం లో కాంగ్రెస్ శ్రేణులు
- పాల్గొననున్న ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి
- భద్రాద్రి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటున్న జిల్లా వాసులు

2 లో..

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనంతరం ముఖ్యమంత్రి హెూదాలో సోమవారం ఎనుముల రేవంత్ రెడ్డి తొలిసారిగా భద్రాద్రికి విచ్చేయనున్నారు. ముఖ్యమంత్రి తో పాటుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా హాజరుకానున్నారు. జిల్లాకు ముఖ్యమంత్రి తొలిసారిగా విచ్చేస్తుండడంతో సాదరస్వాగతం పలికేందుకు ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు, అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే మహిళా లకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్ లాంటి పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ఆదరాభిమానాలు పొందారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అకాంక్షను నెరవేర్చింది..
- విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )- నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచల లో పర్యటించనున్న సందర్భంగా భద్రాచలంలో చేస్తున్న ఏర్పాట్ల ను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం సాయంత్రం పరిశీలించి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలను వివరాల అడిగి తెలుసుకున్నారు.నంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ఇందిరమ్మ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఎన్నికలకు ముందు అభయ హస్తం కార్యక్రమము ద్వారా సోనియా గాంధీ ప్రియాగాంధీ రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మిగతా 2 లో....

# శ్రీవిద్య స్కూల్లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న జిల్లా డీఈవో



2 లో..

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )- ఆదివారం పాల్వంచలోని స్థానిక శ్రీవిద్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే విద్యా వైజ్ఞానిక ప్రదర్శన డీఈవో వెంకటేశ్వర చారిచే ప్రారంభించారు.

# గంజిబాబు మట్కా దందా




లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- మట్కా దందాకు అడ్డుకట్ట పడటం లేదు. సాంకేతికత విస్తరిస్తుండంతో ఇంటర్‌నెట్ వేదికగా గుట్టుగా కొనసాగిస్తున్నారు. తక్కువ సమయంలో సులభంగా డబ్బులు సంపాదించాలన్న అత్యాశలో పడి పేద, మద్య తరగతి ప్రజలు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు.

2 లో..

- గంజి పాలు అవుతున్న పేద కుటుంబాలు
- అధికారుల కళ్లు గప్పి అక్రమంగా ఆట
- బానిసలవుతున్న పేద మధ్యతరగతి యువత
- రోజు లక్షల్లో లావాదేవీలు

# నేడు భద్రాద్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-భద్రాచల వాసుల కల నెరవేరేనా...**

రాష్ట్ర విభజనలో భాగంగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం ని పోలవరం ముంపు ప్రాంతం అని బుచిగా చూపి 5 మండలాలను ఆంధ్రలో కలపడం తో తీవ్ర గందరగోళం ఏర్పడింది. తిరిగి వాటిని తెలంగాణలో కలపాలనే వాదన జిల్లా వాసుల నుండి గట్టిగా వినపడుతున్నప్పటికి వాటిని సాధించడంలో గత ప్రభుత్వం విఫలమైందనే విమర్శలు లేకపోలేదు. 2023 గోదావరి వరదల సమయంలోను సర్వం కోల్పోయి నిరాశ్రయులై న వారికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని, ముంపుకు గురికాకుండా 1000 కోట్లతో పక్కా గృహాలను నిర్మిస్తామని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలవాసులకు హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామిని నెరవేర్చడంలో విఫలమయ్యారు. దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి లో భాగంగా 100 కోట్లు కేటాయిస్తామనే హామీ సైతం నిధులు విడుదల చేయడం లో అలసత్వం వహించింది గత ప్రభుత్వం.

కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో అయోధ్య రామాలయాన్ని



ప్రతిష్టాత్మకంగా నిర్మించినప్పటికి, భద్రాచల క్షేత్ర అభివృద్ధిలో మోడీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శలు లేకపోలేదు.

ఏళ్లుగా పరిష్కరానికి నోచుకోని భద్రాచల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించి వాటి పరిష్కర దిశ గా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. తొలిసారిగా నేడు ముఖ్యమంత్రి భద్రాచలం కి రానుండడంతో భద్రాద్రి అభివృద్ధి పై ఏలాంటి ప్రకటనలు చేస్తారోనని జిల్లా వాసులు సర్వత్రా ఆశక్తి గా గమనిస్తున్నారు.

**-ముఖ్యమంత్రి పర్యటన వివరాలు...**

ఉదయం 8.45 కి బేగంపేట విమానాశ్రయం నుండి బయలుదేరి 9 గంటలకు యాదగిరిగుట్టకు చేరుకుంటారు. 9.30 కి యాదగిరి నరసింహస్వామి దర్శనానంతరం 11 గంటలకు అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా 12 గంటలకు భద్రాచలం కి చేరుకుని సీతారాముల దర్శనం చేసుకోనున్నారు. 1 గంటకు భద్రాచలం అగ్రికల్చర్ మార్కెట్ కమిటి గ్రౌండ్ నందు హౌసింగ్ ప్రోగ్రాం ని ప్రారంభించనున్నారు. 2 గంటలకు లంచ్ అనంతరం మధ్యాహ్నం 2.45 నుండి 3.30 గంటల వరకు అధికారులతో సమీక్షా నిర్వహిస్తారు. తిరిగి సారపక నుండి 3.30 కి ప్రారంభమై హెలికాప్టర్ ద్వారా 4 గంటలకు మణుగూరు చేరుకుని 5 గంటల వరకు జరుగనున్న ప్రజాదీవెన బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం తిరుగు ప్రయాణమై సాయంత్రం 6.10 బేగంపేట చేరుకొన్నారు.

# గంజిబాబు మట్కా దందా

గతంలో చీటీల రూపంలో మట్కా ఆట ఆడేవారు. ప్రస్తుతం పెరిగిన టెక్నాలజీని వినియోగించుకొని సెల్ ఫోన్‌ల ద్వారా, ఎక్కువ శాతం చదువు రాని వారి దగ్గర చిట్టీల రూపంలో మట్కా దందా నిర్వహిస్తున్నారు. మట్కా నిర్వహిస్తున్న వారు, ఆడుతున్న వారిలో తరచూ ఒకరిద్దరూ పోలీసులకు పట్టు బడుతున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ప్రత్యేకంగా ఏజంట్లను ఏర్పాటు చేసుకొని దందాను విస్తరించుకుంటున్నారు.

**-గూడెం కేంద్రంగా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో ఎక్కువగా....**

కొత్తగూడెం పట్టణ ప్రాంతంలో రోడ్డుపై ఉన్న షాప్ కేంద్రంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ కేంద్రంగా మాట్కా నడుస్తోంది. జిల్లాలో రోజుకు రూ. 10 రూపాయల నుంచి లక్షల వరకు మట్కా జూదం నడుస్తున్నట్లు అంచనా ఉంది. ఈ జూదంలో ఒక్కో ఏజెంట్ రోజుకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు సంపాదిస్తున్నారని సమాచారం.




రోజంతా కష్టపడి సంపాదించిన కూలి డబ్బులంతా మట్కా నంబర్ల ఆటలో పోగొట్టుకుంటున్న కుటుంబాలు వందల్లో ఉంటున్నాయి.

**-రెండు గంటల వ్యవధిలోనే...**

మట్కా దందా సుమారు రెండు గంటల వ్యవధిలోనే పూర్తి చేస్తున్నారు. ఓపెన్, క్లోజ్, బ్రాకెట్, పానాగా సాగుతున్న ఈ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. నిర్వాహకులు మొబైల్ ద్వారా ఆటగాడు చెప్పిన నంబరును రాసుకొని, డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేస్తుంటారు. డబ్బులు తీసుకోవడం సైతం గూగుల్ పే, ఫోన్ పే పద్ధతిలో గానీ, ఇతర మొబైల్ బ్యాంకింగ్ సిస్టం ద్వారా గానీ ఒక అకౌంట్ నుంచి ఇంకో అకౌంట్‌లోకి మారుతున్నాయి. ఏజెంట్లు ఎవరికీ అనుమానం రాకుండా కూరగాయలు, పాన్ షాప్ లు చిన్న చిన్న దుకాణాల్లోనూ మట్కా నిర్వహిస్తున్నారని ఆరోపణలున్నాయి. అధికారులు ఇప్పటికైనా ఈ మట్కా జూదంపై ప్రత్యేక దృష్టి సారించి కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మండల పేద ప్రజలు గంజి పాలు కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

ఇప్పటికే ప్రజా ప్రభుత్వమైనా ఇందిరమ్మ పాలనలో నాలుగు హామీలును ఇంటింటికి చేర్చిన ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఇకపోతే ఐదవ కార్యక్రమమైన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని భద్రాచలంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా మధ్యాహ్నం ఒంటిగంటకు భద్రాద్రి రాముడు పాదాల సాక్షిగా కార్యక్రమం ప్రారంభిస్తారని తెలిపారు.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రజా లపక్షాన నిలిచిన ప్రభుత్వము మన కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.రాష్ట్ర విభజన జరగకముందు దేశంలోనే అత్యధికముగా ఇందిరమ్మ ఇండ్లను కట్టించిన ప్రభుత్వము మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన మాటలు విస్మరించి ప్రజలను మోసం చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలకు బొమ్మలు ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజలు ఏం చేస్తారు లే అనుకొని మోసం చేయడం



గత ప్రభుత్వానిదని ఆవేదన వ్యక్తం చేశారు.. గత ప్రభుత్వము హయాంలో డబల్ బెడ్ రూమ్ కార్యక్రమాన్ని చేపట్టి అందని ద్రాక్ష పనులుగా మళ్లీ మా ప్రభుత్వం వస్తే ఇస్తామని మోసం చేసిన ప్రభుత్వము కనుక ప్రజలు ఛీ కొట్టారని తెలిపారు.ఇందిరమ్మ ప్రభుత్వ%శీ% ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా నిరుపేదలైనటువంటి వారికి అందరికీ న్యాయం జరుగుతుందని ఇది మీ ప్రభుత్వం అని తెలిపారు.. నాది నీది అనే భేదం లేకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు..

గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామసభల్లోని ఎంపిక చేసి ప్రతి నియోజకవర్గమునకు 3500 ఇండ్లు అందజేసే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించబోతున్నారని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 20 లక్షల ఇండ్లు తగ్గకుండా కట్టించాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని అన్నారు.ండో విడతలుగా ఇంటి స్థలము లేనివారికి స్థలముతో పాటు ఎస్సీ, ఎస్టీల ప్రజలకు ఆరు లక్షల రూపాయలు అందజేస్తామని, గిరిజనేతరులకు ఐదు లక్షలు అందజేసే ఆలోచనతో ప్రభుత్వం చిత్త శుద్ధితో ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే సమావేశంలో ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ విధంగా స్పందించారు. కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వం ఆయాములో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు తప్పకుండా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని పాత్రికేయ సోదరులు ఆధర్య పడవద్దని ఇది మీ ప్రభుత్వం మన ప్రభుత్వము అందరికీ న్యాయం చేసే ప్రభుత్వము అని తెలిపారు.

## జమాఅత్ ఏ ఇస్లామి హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాపు సీతాలక్ష్మి , మునిసిపల్ చైర్ పర్సన్ పిలుపునిచ్చారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వాలు చేస్తున్న పథకాలను ఉపయోగించుకొని ముందుగా సాగాలన్నారు. అన్ని రంగాలలో మన మహిళలు సాంకేతికతను అందిపుచ్చుకుని ఆర్థిక స్వాలంబన సాధించాల్సిన అవసరం వు%శీ%దన్నారు.షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ ఉద్యోగాలలో రాణించాలని తద్వారా ఆర్థికంగా స్థిరత్వం సాధ్యం అవుతుంది అన్నారు.జెఐ వాచ్ జిల్లా అధ్యక్షురాలు పర్వీన్ ముస్తఫా మాట్లాడుతూ ఇస్లాంలో మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు కల్పించడం జరిగింది అన్నారు.జమాఅత్ ఏ ఇస్లామి పట్టణ ఉపాధ్యక్షురాలు షెహనాజ్ జహంగీర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జమాత్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంది అన్నారు. సింగరేణి సేవసమితి కార్యదర్శి మునిలా మాట్లాడుతూ మహిళలు స్వావలంబన సాదించేందుకు తమ సంస్థను ఉపయోగించు కోవాలని అందుకు సహకారాన్ని అందిస్తామన్నారు.ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలు షమీమ్ సుల్తాన మాట్లాడుతూ మన సమస్యల పై మనమే పోరాడాలని మహిళలు అందరు ఐక్యంగా ఉండాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చుంచుపల్లి కాంగ్రెస్ మహిళ కార్యదర్శి సరళ,జిల్లా న్యూస్ రిపోర్టర్ హిమశ్రీ, జెఐవాచ్ సభ్యులు సఫురా, అస్మా బుతుల్, షాహీదా, ఇస్మతిన్నిసా, జాహెదా, రజియా , పెద్దమొత్తంలో మహిళలు పాల్గొన్నారు.

## శ్రీవిద్య స్కూల్లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న జిల్లా డీఈవో



విద్యార్థినీ విద్యార్థులు సైన్స్, గణిత , సాంఘిక శాస్త్రలపై పలు అంశములను ప్రదర్శించి, తల్లిదండ్రులు పాఠశాలకు విచ్చేసిన అతిథులను ఆకర్షింప చేశారు. ఈ సందర్భంగా డీఈవో వెంకటేశ్వర చారి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తు క్రమశిక్షణతోనే సాధ్యమని అట్టి క్రమశిక్షణను అలవర్చుకుని, లక్ష్యసాధన దిశగా విజయతీరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ రామ్మూర్తి , నలందా విద్యాసంస్థల చైర్మన్ లయన్ మేదరమెట్ల వెంకట చౌదరి , సీఈవో చైతన్య కృష్ణ , ప్రిన్సిపల్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# అయ్యా ముఖ్యమంత్రి గారు కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచండి : ఐఎఫ్టియు విజ్ఞప్తి









ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- నేడు భద్రాచలం వస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,జిల్లా మంత్రి, సింగరేణి చైర్మన్ కు జీతాలు పెంచాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి కోరారు.సింగరేణిలో 56 డిపార్మెంట్లలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని ఈ కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధహక్కులు అమలు కావడం లేదని జోడోయాత్ర సందర్భంగా సింగరేణి ఇల్లందు లో పర్యటించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కలసి జీతాలు పెంచాలని కోరి వినతి పత్రం ఇచ్చామని గుర్తు చేశారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిని చూస్తున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు సింగరేణి ఎన్నికల సందర్భంగా ఇల్లెందుకు వచ్చిన ఈ జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సింగరేణి చైర్మన్ బలరాంకు వినతి పత్రాలు ఇచ్చానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పటికీ రాష్ట్రంలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల విషయంలో నిర్ణయం తీసుకోకపోవడం వలన కార్మికులు నిరాశతో ఉన్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధహక్కులు, వైద్యం పిఎఫ్ ఇవ్వటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 11 నా భద్రాచలం మణుగూరు వస్తున్న సందర్భంగా జీతాలు పెంచే విధంగా నిర్ణయం ప్రకటించాలని కోరారు.

# మార్గదర్శిని స్కూల్లో టెన్త్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ

**– రాష్ట్రస్థాయి మార్కులు సాధించాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి విద్యార్థులకు పిలుపు.**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ జరిగింది.ఆదివారం కోర్ట్ ఏరియా బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోర్టు ఏరియా విద్యార్థులతో సహా నెంబర్ టు బస్తి, 14 నెంబర్ బస్తి మార్గదర్శని విద్యార్థులు వీడ్కోలు పార్టీకిహాజరయ్యారు. ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ వీడ్కోలు పార్టీలో ముందుగా చైర్మన్ తో పాటు పాఠశాల డైరెక్ట్లు యాదగిరి రాంబాబు,ఆర్వపల్లి రాధాకృష్ణ స్థానిక వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో వారం రోజుల్లో వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. ప్రతి విద్యార్థి పది పాయింట్లు సాధించేలా ప్రణాళికలను రూపొందించుకొని ఉపాధ్యాయుల సలహాలు









సూచనలు తీసుకుంటూ చదవాలని సూచించారు. విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. 13 సంవత్సరాల పాఠశాల విద్యకు 10లో సాధించే మార్కులే తార్కాణం అన్నారు. పరీక్షల్లో ప్రతినిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు సమాధానం రాయాలి అన్నారు. మార్గదర్శిని పాఠశాలకు ఉత్తమ ఫలితాలు కొత్తేమీ కాదని ఈ సంవత్సరం కూడా రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధిస్తారని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెర్ లో పాటిస్పేట్ చేసిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ధ్రువీకరణ పత్రాలను, మెడల్స్ ను బహుకరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంజయ్ నగర్ లో గృహజ్యోతి విద్యుత్ జీరో బిల్లును ప్రారంభించిన మాజీ సర్పంచ్ పాయం స్వాతి.



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)- ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా గృహజ్యోతి 200 యూనిట్లు ఫ్రీ కరెంటును జీరో బిల్లును బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి ఆదివారం లబ్ధిదారులకు అందించారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను డేరింగ్ అండ్ డాషింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గం మడమ తిప్పకుండా మాట పడకుండా అందిస్తారని మాజీ సర్పంచ్ పాయం స్వాతి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ చేయుత నివ్వాలని పార్లమెంటు ఎలక్షన్లో హస్తం గుర్తుకు ఓటేయాలని ఆమె కోరారు.

# ఇల్లందు మండలంలో నూతన రహదారుల కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 15 లక్షల రూపాయలతో రెండు అంతర్గత రోడ్లను ఒక సైడ్ కాలువను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదివారం శంకుస్థాపన చేశారు. మండలంలోని రేపల్లెవాడ గ్రామపంచాయతీ పరిధిలో గల నిజాంపేట, కట్టుగూడెం గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్వాతి, పెస ఉపాధ్యక్షుడు ఆంజనేయులు ఐదో వార్డ్ నెంబర్ తుర్క విజయ్ మూడవ నెంబర్ సూర్య కో ఆప్షన్ ఆముదాల బాలసురైన ఎంపీటీసీ ప్రమోద్ కుమార్ మండల కో ఆప్షన్ సభ్యులు ఘాజి బాలాజీ నగర్ పంచాయతీ కార్యదర్శి తిరుపతిరావు ఎంపీఓ చిరంజీవి ఎంపీడీవో దన్ సింగ్, అధికారులు గ్రామ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపటి ప్రజాదీవెన సభను జయప్రదం చేయండి

**– కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అశేషంగా తరలిరావాలి మంత్రి పొంగులేటి పిలుపు**



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో ఈ రోజు మధ్యాహ్నం 3గంటలకు జరిగే ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత భద్రాచలం రాములోరిని దర్శించుకుంటారని, అనంతరం మణుగూరులో జరిగే సభలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు గాను ఇప్పటికే నాలుగు గ్యారంటీలను నెరవేర్చామని, తాజాగా ఐదో గ్యారంటీకి శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. కావున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కోరారు.

# బతుకుని జ్ఞాన వికాస యుద్ధంగా చేయడం నేర్పిన మాతా సావిత్రిబాయి పూలే-పీడీఎస్యు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-చదువుల తల్లి, ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 125వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోఆదివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడి ఎస్ యూ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి జె గణేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలిని, సామాజిక విప్లవకారిణి అని అన్నారు. దేశంలో ఉన్న కుల వ్యవస్థ చాందసవాదులు అగ్రకులం వారికెనని ముఖ్యంగా మహిళలు విద్యను నేర్చుకో వద్దని అదే సామాజిక న్యాయం గా నడుస్తున్న కాలంలో సావిత్రిబాయి పూలే కుల, మత కట్టుబాట్లను ఎదిరించి సమాజాభివృద్ధికై తన భర్త మహాత్మ జ్యోతిరావ్ పూలే దగ్గర విద్య అభ్యసించి కుల,మత,లింగ వివక్షత లేకుండా పాఠశాలను నెలకొల్పి ప్రజల అందరికీ విద్య నేర్పింది అని విద్య అందరికీ సొంతమని జ్ఞానం అనేది ఏ ఒక్కరికి సొంతంకాదని ఆచరించి చూపిందని ఈ క్రమంలోనే అనేక అవమానాలకు దాడులకు గురి అయిందని ఆయన తెలిపారు. అవన్నీ భరిస్తూ సమాజ అభివృద్ధే లక్ష్యంగా మహిళల కు చదువు నేర్పించి ముందుకు నడిచిందని, అలాంటి సావిత్రిబాయి పూలే ఆశయాలను పిడిఎస్యు ముందుకు తీసుకెళ్తుందని అన్నారు.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు విద్య అందని ద్రాక్షగా చేస్తున్నాయని బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య ప్రైవేటీకరణ పేరా అందకుండా చేస్తున్నారని, అగ్రకుల ఆధిపత్య ధోరణులు తిరిగి ప్రైవేటు రూపంలో వస్తున్నాయని వీటిని ఎదుర్కొనేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు నాయకులు నరేష్, సాయి, సిద్దు, నరేష్, సంతోష్ , వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రామవరం లో ఘనంగా సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి వేడుకలు



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం అంబేద్కర్ భవన్ (మాదిగ సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో ఘనంగా భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా కన్వీనర్ కొయ్యడ వెంకన్న అధ్యక్షత వహించగా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బరిగెల భూపేష్, సామర్ల సమ్మయ్య, మాతంగి లింగయ్య, ఆవునూరి సంజీవరావు, కొత్తూరి మదనయ్య, ఇల్లందుల దుర్గయ్య, అన్నవరం, మద్దికుంట గణేష్, నమిల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# వేలాదిమంది నిరుపేదలకు గూడు కల్పించిన చరిత్ర సిపిఐదే

**-భారత కమ్యూనిస్టు పార్టీ ద్వారానే నిరుపేదలకు న్యాయం జరుగుతుంది**
**-రేపు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను అందజేయనున్న శాసనసభ్యులు కూనంనేని**
**-పేదల ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష పిలుపు**





కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెం డబల్ బెడ్ రూమ్ ల వద్ద కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు చేతుల మీదుగా 12 వ తారీకు మంగళవారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటలకు ఇంటి స్థలం లేని అర్హులుగా ఎంపికైన 800 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాన్ని అందజేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష ఈ సందర్భంగా పాత కొత్తగూడెంలోని ఇళ్ల స్థలాలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో వేలాది మంది నిరుపేదలకు గూడు కల్పించిన చరిత్ర సిపిఐ పార్టీ దేనని నియోజకవర్గంలో అనేక కాలనీలు వేపిచ్చి 20వేల కుటుంబాలకు గూడు నిలబెట్టిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు. పోరాటాల ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు .వేలాదిమంది గూడు లేని నిరుపేదలను సమీకరించి ప్రభుత్వాలపై పోరాటాలు చేయటం ద్వారానే పేదోడి ఇంటికల నిజమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల పంపిణీలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పేదలకు ఇళ్ల స్థలాలు అందజేసేందుకు స్థానిక శాసనసభ్యులు కృషి చేస్తున్నారని అని అన్నారు .పాత కొత్తగూడెంలో పేదలకు అందించిన ఈ ఇళ్ల స్థలాల్లో ప్రజలకు మౌలిక వసతులైన మంచినీళ్లు ,విద్యుత్తు, రోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మాణానికి నిధులు కేటాయించి ఈ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కూనమినేని కృషి చేస్తారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమ్మలయ్య మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, 11 వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలార్ ప్రసాద్, సురేష్ ,శాఖ కార్యదర్శులు సూరి మెను జనార్ధన్, ఎస్కే జలీల్, మట్టపర్తి రమేష్, కోన హరి, నాగరాజు చందర్ తోగరు న రేందర్ ,భానోత్ శ్రీను, కుట్టి భాగ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేయండి

**–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



సుజాతనగర్ ,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి జిల్లా మణుగూరులో నిర్వహించే ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరులో జరిగే ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలన్నారు. మణుగూరులో నిర్వహించే ఈ సభకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. పదేళ్లుగా ప్రజల సమస్యలను కళ్లారా చూసిన సీఎం రేవంత్‌రెడ్డి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాల్లో నాలుగింటిని అమలు చేస్తుందని, పరిపాలన పరంగా ఉన్న ఇబ్బందులను అధిగమించి రేపు మరో గ్యారెంటీ అయిన ఇందిరమ్మ ఇళ్ల గ్యారెంటీ కూడా అమలు చేయనుందని చెప్పారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తదితర కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అయన పిలుపునిచ్చారు.

# బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యెర్రా కామేష్

**–ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది యెర్రా కామేష్ ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ నియమించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీతో బీఆర్ఎస్ పొత్తులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.అదేవిదంగా గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.బీఎస్పీ నాయకులు,కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ టిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావును గెలిపించి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు.తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కామేష్ ను జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి,నాగుల రవికుమార్,యర్రంశెట్టి రాజేశ్వరి,కేతిని కుమారిలి తదితరులు అభినందించారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ప్రకటించాలి

**-నిధులు కేటాయించి ,అభివృద్ధి పరచాలి.**
**-హామీలు ఇవ్వడం కాదు ఆచరణాత్మక విధానం కావాలి.**
**-ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఉద్ఘటన.**



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మొదటిసారిగా వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సిపిఎం జిల్లా కమిటీగా స్వాగతం చెబుతున్నామన్నారు. అదే సందర్భంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన హామీలు ఇవ్వాలనీ, ఆచరణాత్మకమైన పాత్ర పోషించేలా నిధులు కేటాయించాలని భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా మంచికంటి భవన్లో నేడు జరిగిన ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడారు.జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినప్పటికీ, సరైన సౌకర్యాలు, సంబంధిత వైద్య పరికరాలు లేవని సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సరిగా లేకపోవడం, ఉన్న డాక్టర్లతో వైద్యం అందేలా కృషి చేస్తున్నప్పటికీ ఫలితాలు రాకపోవడం వల్ల సామాన్య ప్రజలు అనేక సమస్యలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య పరికరాలు ,డాక్టర్ల సంఖ్యను పెంచి , సిబ్బందిని కూడా సమకూర్చి అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈ జిల్లాలోని వైద్యం అందుబాటులో వచ్చే విధంగా జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. షెడ్యూల్లో పరిశ్రమలలో కనీస వేతనం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . పరిశ్రమలకు కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉందని అసంఘటిత కార్మిక వర్గానికి అండగా నిలబడి కనీస వేతనాలు అమలు అయ్యేలా ప్రకటన చేయాలని ఆయన అన్నారు . అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, డబల్ బెడ్ రూమ్ లు అందేలా సమగ్రమైన ఆచరణాత్మకమైన హామీ ఇవ్వాలని కోరారు. విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని నేటికి కేటాయించలేదని వెంటనే విలేకరులకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలులో నిర్లక్ష్యం వహించారని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు . ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసే పనులే చెప్పాలని చెప్పినవి కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐఏఎం ఏర్పాటు కోసం కృషి చేయాలని అన్నారు .అధికంగా ప్రాజెక్టులు కలిగిన మన జిల్లాకు తగిన నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న పొడు సాగుదారులు 84 వేల మంది రెండు లక్షల 90 వేల పైచిలుకు ఎకరాలకు దరఖాస్తు చేసుకోగా ,50వేల మందికి ఒక లక్ష యాభై వేల ఎకరాలు భూమికి పట్టాలు ఇచ్చారని మిగతా వాటికి హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలి అన్నారు. తునికాకు సేకరణలో రాష్ట్ర మొత్తం 119 కేంద్రాలు ఉంటే కేవలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 27 కేంద్రాలలు ఉన్నాయని, తుని కాక సేకరణ పనులు ప్రారంభించాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న బైపాస్ రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, ప్రజల ప్రాణాలని కాపాడాలని అన్నారు. సీతారాం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతులందరికీ నీరు అందేలా చేయాలని కోరారు.హామీలు అమలు నిర్దిష్ట సమయంలో అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల సిపిఎం పార్టీ అధ్వర్యంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, రిపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజాదీవెన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి.. కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే ప్రజా దీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్న శెట్టి యుగంధర్ ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం లోని మణుగూరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించబోయే ప్రజా దీవెన కార్యక్రమంలో ఎన్నికల 6 గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# కోడి పందాల స్థావరంపై దాడి

**- 7గురు వ్యక్తులు,9 వాహనాలు,4 సెల్ ఫోన్లు,2కోడి పుంజులు పట్టివేత**

**- అసాంఘిక కార్యక్రమాల సమాచారం తెలపండి సి.ఐ కిరణ్..ఫోన్ 8712659167**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

రహస్యంగా కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై పట్టణ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు.పట్టణ సి.ఐ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిదిలోని రేజర్ల గ్రామ శివార్లలోని ఓ తోటలో రహస్యంగా కోడి పందాలు నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని, దాడులలో 7గు రు వ్యక్తులు,9ద్విచక్ర వాహనాలు,4సెల్ఫోన్లు,2కోడిపుంజులు రూ.4070 నగదు పట్టుబడ్డాయని,మరి కొందరు వ్యక్తులు పరార య్యారన్నారు పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**అసాంఘిక కార్యక్రమాల సమాచారం తెలపండి**

మండలంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాల సమాచారం తెలపాలని,సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.సమాచారం తెలపాల్సిన ఫోన్ నంబర్ సి.ఐ కిరణ్ 8712659167

# కాలువ కట్టల పై గస్తీ....!

**-నీరు చోరీ చేయకుండా పహారా**

**- పోలీసులు....ఇరిగేషన్ సిబ్బంది జాయింట్ ఆపరేషన్**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నగర ప్రజలకు తాగునీటి కోసం సాగర్ జలాలను విడుదల చేయటంతో వాటిని చోరీ చేయకుండా పోలీసులు, ఇరిగేషన్ అధికారులు గస్తీ కాస్తున్నారు. సాగర్ జలాలు పాలేరు రిజర్వాయర్ నుంచి ఖమ్మం కు సాగర్ కెనాల్ నుంచి నీటి సరఫరా చేస్తున్నారు.కాగా నేలకొం డపల్లి మండలం లోని రాజేశ్వరపురం వద్ద నున్న నందిగామ బ్రాంచి కెనాల్ వద్ద ఉన్న లాక్ ల వద్ద పోలీసులు.ఇరిగేషన్ సిబ్బంది రాత్రింబవళ్లు పహారా కాస్తున్నారు.రాత్రి వేళలలో నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు సిబ్బంది తో కాలువ కట్ట పై పెట్రోలింగ్ నిర్వహించారు.అదే విధంగా ఇరిగేషన్ సిబ్బంది లష్కర్స్ రాత్రి వేళలలో కాలువ కట్టల పై పడుకుని కాపాలా కాస్తున్నారు.నందిగామ బ్రాంచి కెనాల్ పరిధిలోని పంటలకు నీళ్లు లేక నెర్రెలు భారీ చాచటంతో రైతులు ఆందోళన చేపట్టడంతో రైతులు లాకులు ఎత్తుతారని ముందస్తుగా లాకర్ల వద్ద గస్తీ పెంచారు.

# బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క...







**చితకాని సూర్య మెజర్ న్యూస్:-** మండల పరిధిలోపలు అభివృద్ధి కార్యక్ర మాలకు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.ఏడు కోట్ల వ్యయంతో నిర్మించనున్న పొద్దుటూరు పాతర్లపాడు బీటీ రోడ్డుకు...రాఘవపురం నుండి అల్లిపురం వరకు200.00 లక్షతో...రాఘవపురం నుండి లచ్చగూడెం వరకు 280.00 లక్షలతో నిర్మించునున్న నూతన బి.టి. రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో.. మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు నాయకులు. వివిధ హోదాలో ఉన్న అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# చెక్కల ఇల్లు వచ్చేసింది....!

**-50 గజాల స్థలంలో ఇల్లు ఏర్పాటు**

**-రూ.6.50 లక్షలతో ఇంటిని తెచ్చిపెడుతున్న వైనం**

**-ఆసక్తిగా తిలకిస్తున్న పరిసర ప్రాంతాల ప్రజలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పునాది తీసేది లేదు... సిమెంట్,రాళ్లు,ఇసుక ఏది కలిపేది లేదు.అది కూడ అతి కొద్ది స్థలంలోనే ఇంటిని తీసుకొచ్చి పెడుతున్నారు. ఓ వెంచర్ లో చెక్కల ఇంటిని ఏర్పాటు చేయటంతో ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామ టౌన్షిప్ లో రియల్టర్లు తాజాగా చెక్కల ఇంటిని ఏర్పాటు చేశారు.50 గజాల స్థలం లో చెక్కలతో ఓ అందమైన ఇంటిని ఏర్పాటు చేశారు.హైద్రాబాద్ లో తయారు చేసి తీసుకొచ్చి ఇక్కడ ఫిట్ చేశారు.బెడ్ రూమ్.సిట్ రూమ్,హాలు, ఆటా కలిగిన చెక్కల ఇంటిని హైద్రాబాద్ లో తయారు చేసిన ఇంటిని తీసుకొచ్చి ఇక్కడ పిట్ చేశారు.వెంచర్ నిర్వహకులు రంగిశెట్టి వెంకటప్పయ్య,రావిళ్ళ కృష్ణారావు,మేనేజర్ సురేష్ నాయుడు నేలకొండపల్లిలో చెక్కల ఇంటిని ఏర్పాటు చేశారు.దీని విలువ దాదాపు 6 లక్షల 50 వేలు వరకు ఖర్చు వచ్చిందని యజమానులు తెలిపారు. కాగా అందమైన చెక్కల ఇంటిని









తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. ఒకప్పుడు పట్టణంకే పరిమితమైన చెక్కల ఇల్లు నేలకొండపల్లికి రావడంతో పలువురు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టు రట్టు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ (11) :** కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తిరువూరు క్రాస్ రోడ్లోని వాహనాలు తనిఖీలో బాగంగా, అనుమానాస్పద స్థితిలో వాహనం ఆపకుండా అతివేగంగా షిఫ్ట్ డిజైర్ రెడ్ కారు వెళుతున్న విషయాన్ని గమనించిన ఎస్సై షేక్ షాకీర్ , తన సిబ్బందితో వారిని అదుపులోకి తీసుకొని వారిని విచారించగా అప్పుడు విషయం తెలిపారని, సీ సీ ఎస్ ఏ సీ పీ రఘు మీడియా సమావేశంలో తెలిపారు. సత్తుపల్లి టౌన్ సీఐ , రూరల్ సీఐ ,ఆదేశాల మేరకు ఎస్సై షాకీర్ ఆధ్వర్యంలో సిబ్బంది ఏఎస్సై చారి, హెచ్ సీ శ్రీనివాసరావు, పీ సీ రమేష్ ,జగదీష్, ప్రసాద్, శ్రీనివాసరావు, మొత్తం నలుగురు వ్యక్తులు ఉన్నారు. వారి యొక్క వివరాలు అడుగగా నీలాల అనిల్ కుమార్ ,20 వై ట్రాక్టర్ డ్రైవర్ రూట్ ఆఫ్ రాంనగర్ , సత్తుపల్లి,ఖమ్మం జిల్లా భీమిని రాజ్కుమార్ 21 వై ట్రాక్టర్ డ్రైవర్ మందమర్రి, మంచిర్యాల జిల్లా, రామ్



దేనికి రాజ్ కుమార్ ,ఆర్ యం పీ వైద్యులు రామరావుపల్లి విలేజ్ పాలకుర్తి మండల్, పెద్దపల్లి డిస్ట్రిక్ట్ 4 కారం రాము సన్ ఆఫ్ కృష్ణమూర్తి 30 ఇయర్స్,కోయ, కూలీ వేమికుండా విలేజ్ దం పేట రోడ్డు మొలకలపల్లి మండల్ పైన తెలిపిన ఒకటి , రెండు లోని నేరస్తులు గత నెల రోజులుగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 17 చోట్ల దొంగతనాలు చేసినాము అని నేరస్తులు ఒకటి రెండు ఒప్పుకోవడం జరిగింది నేరస్తులు మూడు నాలుగు లో ఉన్న నేరస్తులు దొంగతనం చేసిన వస్తువులను అమ్మడంలో సహాయం చేసే వాళ్ళగా చెప్పడం జరిగింది మొత్తంగా బంగారం 97.02 వెండి 120 గ్రాములు మూడు ద్విచక్ర వాహనములను స్వాధీనం చేసుకోవడం జరిగింది స్వాధీనం చేసుకున్న వస్తువుల యొక్క విలువ 7,40,000 /- వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఏ సీ పీ తెలిపారు.

# సావిత్రి బాయి పూలే జీవితం నేటి తరంకు ఆదర్శం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సావిత్రి బాయి పూలే జీవితం నేటి తరం కు ఆదర్శమని బీజేపీ రాష్ట్ర నాయకులు తాంద్ర వినోదావు పేర్కొన్నారు. మం డల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అణగారిన వర్గాల ఐక్యత కోసం ఉపాధ్యాయురాలు గా మారి విద్య ను అందించారని అన్నారు. విద్య విప్లవానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గొప్ప సంఘ సేవకురాలు అన్నారు.పూలే ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల లో బీజేపీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. అనంతరం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యకుడు చావా కిరణ్ మండల.

# స్నానాల లక్ష్మీపురం తిరునాళ్ళ జాతరిని పర్యవేక్షించిన

**-ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్**



**వైరాసూర్యమేజర్ న్యూస్:**: స్నానాల లక్ష్మీపురం తిరునాళ్ళ జాతరలో వివిధ రకాల వ్యాపార గుడారములను సందర్శించి వారి వ్యాపారం గురించి మరియు జాతర గురించి అడిగి తెలుసుకున్నారు తిరునాళ్ళలో ప్రసిద్ది గాంచిన మిఠాయి దుకాణాలలో మిఠాయి కొనుగోలు చేసి రుచి చుసినారు... అక్కడ భక్తులతో కలిసి తిరునాళ్ళలో కలియ తిరిగినారు. అనంతరం జాతరలో ఆలయ కమిటీ నిర్వహించిన మ్యూజికల్ నైట్ని తిలకించినారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. టిపిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి , దొడ్డ పుల్లయ్య , వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణా, ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర , నూతి బాబు. భువనేశ్వర్ రాజు . జన్ను , నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

# పోలంపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో హెూమగుండం

## –మండలంలో ఆదివాసీల ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి మండలంలోని చిన్న కురవిగా పిలవబడే వీరభద్రస్వామి ఆలయం సింగరేణి మండలం పోలంపల్లిలో ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో 30 ఏండ్లుగా నడుస్తుంది.వీరభద్రుడు సమేత భద్రకాళి అమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీరుస్తుండటంతో సుదూరపు ప్రాంతాల నుండి భక్తులు ఈ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకు ంటున్నారు. ఆదివాసి గిరిజనుడైన మూతి వీరభద్రం పూజారిగా ఆలయంలో నిత్య పూజలు చేస్తుంటారు.గ్రామస్తులు, దాతల సాయంతో ఆలయాన్ని తీర్చిదిద్ది ప్రముఖ ఆలయంగా వెలుగులోకి తీసుకవచ్చారు.

**మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు,ఉత్సవాలు..**

వీరభద్రునికి ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వదినం నుండి ఆలయంలో పూజారి మూతి వీరభద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉత్సవాలను నిర్వహిస్తారు.శివరాత్రి ముందు రోజు నుండి ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది.దేవుని కళ్యాణంను ఊరంత కలిసి నిర్వహించి రథ సేవతో ఊరేగింపు నిర్వహిస్తారు. ముఖ్యఘటమైన ఆదివారం కుంకుమ పూజలు ,బోనాల సమర్పణ తర్వాత అగ్నిగుండంను భక్తి శ్రద్దలతో నిర్వహిం చారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సం ఖ్యలో భక్తులు వచ్చి పూజా కార్యక్రమాలలో భాగస్వాముల్యైనారు. అనం తరం ఆలయ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**చిన్న కురవిగా పిలవబడుతుంది– పూజారి మూతి వీరభద్రం**





ఆదివాసీ గ్రామమైన పోలంపల్లిలో వీరభద్ర స్వామి సమేత భద్ర కాళి ఆలయం చిన్నకు రవిగా తీర్చిదిద్దబ డిరదని ఆలయ పూ జారి మూతి వీరభద్రం తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు కోరిన తీరిన అనంతరం ఆలయానికి వివిధ రూపాల్లో ఆలయ అభివృద్దికి పాటుపడ్డారన్నారు. గ్రామస్తులు, దాతల సాయంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ కమిటీ ద్వారా నిత్య పూజా కార్యక్రమాలు,పర్వదినాల్లో ఉత్సవాలు జరపటం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మండలంలోని కోటమైసమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకున్న టిడిపి నేతలు



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మార్చి 10 ) మం డలం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేగా మాలోత్ రామదాస్ నాయక్ గెలవాలని మొక్కిన టీడీపీ నాయకులు ఆదివారం ఆ మొక్కులను తీర్చుకున్నారు. కారేపల్లి టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకోటమైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కారేపల్లి మండల టిడిపి మండల అధ్యక్షులు పోలూరి రామారావు, రైతు సంఘం అధ్యక్షులు దూదిపాళ్ల భాస్కరరావు, మైనార్టీ సంఘం మండల అధ్యక్షులు ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ టీడీపీ మద్దతుతో గతంలో టీడీపీ మార్గంలో నడిచిన మాలోత్ రాందాస్ నాయక్ గెలవాలని ప్రతి టీడీపి కార్యకర్త ఆకాంక్షించారని, దానికి అనుగుణంగా ఎన్నికలలో పని చేశారన్నారు. అమ్మవల్లని దయతో రాందాస్‌నాయక్ ఎమ్మెల్యే గెలిచారన్నారు. రాష్ట్రంలో టీడీపీ పూర్వవైభవం రావాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏన్కూర్ ఎంపీపీ వరలక్ష్మి, కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైరా నియోజవర్గ నాయకులు చలపతిరావు, టీడీపీ మండల కార్యదర్శి బోడ మంగీలాల్, నాయకులు కంచి రమేష్, చిన్ని శ్రీనివాస్ ,తాళ్లూరి సారయ్య, కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తినాయక్, బోడా సెట్‌రాం పాల్గొన్నారు.

# భక్తులకి దాహం తీర్చిన మన ఊరు మన వాడ సేవా కమిటీ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



మహా శివరాత్రి సందర్భంగా లంకపల్లి గ్రామం నుండి నీలాద్రి వెళ్ళే భక్తులకు మన ఊరు మన వాడ సేవా సమితి సభ్యులకు ఉచిత మంచినీటి అందించి దాహార్తిని తీర్చారు. మంచినీటి సరఫరా కార్యక్రమం గత 10 సం నుండి యూత్ సేవా సమితి కొనసా గిస్తున్నారు. శనివారం లంకపల్లి గ్రామంలో పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో యూత్ కమిటీ సభ్యులను ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గొల్లమందల ముత్తారావుమాదిగ, అధ్వర్యంలో మన ఊరు మనవాడ కమిటీ సభ్యులు అనిల్, వేముల సీతారాములు, నవ మురళి, కంచర్ల గోపిరాజు, కోమటి తిరుమలరావు, మిద్దె ప్రసాద్ , నక్క సందీప్, ఉల్లిపోయిన సునీల్, కొనకాల వెంకటేశ్వర్‌రావు లను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుటెండలో ఉదయం 8 గం, ల నుండి రాత్రి 7 గం, ల వరకు ఉచిత మంచినీటి సరఫరా చేయటం చాలా మంచి కార్యక్రమం అని కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరేనో చేపట్టాలని అభినందించారు. ఉచిత సేవా కార్యక్రమాలకు ఎమ్మార్పీఎస్ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నాయకులు జాతీయ నాయకులు కొలిగాపోగు వెంకటేశ్వరావు మాదిగ, బీసీ సంఘం నేత బోగి నరసింహారావు లంకపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు అంభోజు నాగేశ్వరావు మాదిగ, తగరం వీరబాబు మాదిగ, జన్ని మారేష్ మాదిగ, గాడగొట్టి కృష్ణ మాదిగ, కంచర్ల వెంకటేశ్వరావు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాల య్యాయి. పెనుబల్లి మండ లం టేకులపల్లి వద్ద జాతీయ రహ దారిపై అగ్రహారం గ్రామానికి చెందిన రాయిని రాఘవ అనే యువ కుడు తాళ్లపంట నుండి అగ్రహారం బైక్ పై వెళుతుండగా ముందు వెళుతున్న లారీ అకస్మాత్తుగా ఆగడంతో బైక్ పై వెళుతున్న యువకుడు ఢీ కొన్నాడు. ప్రమాదంలో యువకుడి తలకి గాయాలవుగా బైక్ పై ఉన్న మరో యువకుడికి ఇటువంటి గాయాలు కాలేదు. ఈ ఘటనను గమనించిన స్థానికులు పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించిన వ్యవసాయ అధికారి

## – మురళీధర ఏజెన్సీస్ ఫెర్టిలైజర్ షాపుకు షోకాజు నోటీసు

ఏనుకూరు సూర్య మేజర్ న్యూస్






మండలంలోని గార్లఒడ్డు గ్రామానికి చెందిన 20 మంది రైతులు 60 ఎకరాల యాసంగి వరి సాగు కోసం మురళీధర ఏజెన్సీస్ షాపులో అన్నదాత సీడ్స్ 10 10 సాగు చేసి తీవ్రంగా నష్టపోయిన సంగతి పాఠకులకు విధితమే. పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించి వ్యవసాయ అధికారి నరసింహారావు రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మురళీధర ఏజెన్సీస్ విత్తన దుకాణాన్నితనిఖీ చేశారు. రికార్డులను,బిల్లులను పరిశీలించారు. బిల్లులు అసంపూర్తిగా ఉన్నందున షాపు యజమానికి షోకాజు నోటీసు జారీ చేసినట్లు ఏవో నరసింహారావు తెలిపారు.

# ఎల్.ఓ.సీ అందజేసిన ఎం.ఎల్.ఏ రాగమయి



సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్

అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతున్న జల్లి మీనాక్షికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2లక్షల ఎల్.ఓ.సి ని కుటుంబ సభ్యులకు అందజేశారు ఎం.ఎల్.ఏ డా. మట్టా రాగ మయి.మండల పరిదిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన జల్లి మీనాక్షి అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోవటంతో మంజూరైన రూ. 2లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు స్థానిక ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిది ఒక వరమన్నారు.సి.ఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతని,అందరికి మెరుగైన వైద్యం అందాలనే సంకల్పంతో త్వరితగతిన ముఖ్యమంత్రి సహాయ నిధిని మంజూరు చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,పింగళి సామ్యేల్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూరా హెూరీగా గొర్రె పొట్టేళ్ళ పందాలు



**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రెండు జిల్లాలు అనగా ఖమ్మం ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాల స్థాయిలో గొర్రె పొట్టేళ్ళ పోటీలను శివాలయం కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దమల్ల మోహన్ రావు,పెద్ద గోపవరం సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి,మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, దాతలు బుంగ పుల్లారావు, బుంగ వెంకటప్పయ్య, బొగ్గుల చిన్న శ్రీనివాస్ రెడ్డి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ కాశావఝుల నరసింహమూర్తి లతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో 20 గొర్రె పొట్టేళ్లు పాల్గొన్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఆజేష్ రాజుల దేవరపాడు,ద్వితీయ బహుమతిని ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా తొర్లపాడు గ్రామానికి చెందిన పెరుగు నరసింహారావు, తృతీయ బహుమతిని ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా తొర్లపాడు గ్రామానికి చెందిన ఏపూరి పుల్లారావు, చతుర్ధ బహుమతిని ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వేదాద్రి గ్రామానికి చెందిన గుడారి నరేష్ గెలుచుకున్నారు. కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, అవులూరి రాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ రెడ్డి, తల్లపురెడ్డి వెంకటరెడ్డి,లక్ష్మణ్, పెద్ద మళ్ళ రాంబాబు, తల్లపురెడ్డి రామిరెడ్డి,శీలం వెంకటరామిరెడ్డి,దాసరి మోక్షం, పాల కృష్ణారెడ్డి, దండమూడి రవి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి,ఎదురు కృష్ణారెడ్డి, పత్తి అప్పారావు, శీలం సత్యనారాయణ రెడ్డి,శీలం కృష్ణారెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి,పెద్దమళ్ళ శ్రీను,గూడూరు కృష్ణారెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్య బాధపడుతున్న బాధితురాలికి రూ.5వేల సాయం...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి మార్చి10)మండలం బీక్యాతండాలో ఆనారోగ్యంతో బాధపడుతున్న తోటమళ్ల విజయకు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో భీక్యాతండాలోని విజయ ఇంటికి వెళ్ళి ఆమె ఆరోగ్య పరిస్థితిని రైతు బంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఎమ్మెల్యే అనుచరుడు నాగండ్ల జగన్ మోహన్ రావు తెలుసుకోని రూ.5వేలను అందజేశారు.వారికి బాధితురాలు, కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సపావట్ నాగులు,గుగులోత్ భీముడు, ఓంప్రకాశ్,వినోద్‌కుమార్, వాంకుడోత్ గోపాల్,గ్రామస్తులు లక్ష్మన్, రాములు, వినోద్,సూక్య పాల్గొన్నారు.

## ఐదేళ్లలో డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల నిధులు.....

**-మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారాలి.....**
**-రాష్ట్రంలో ఇల్లు లేకుండా ఏ ఒక్కరూ మిగలకూడదు.**
**-.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**చితకాని సూర్య మేజర్ న్యూస్:-**
రాష్ట్రంలో ఇల్లు లేకుండా ఏ కుటుంబం ఉండరాదు అనేది ఇందిరమ్మ రాజ్య లక్ష్యం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క అన్నారు. ఆదివారం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొదటి దశలో ఇవ్వనున్నట్టు తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రజలు చూసి చూసి అలసిపోయారని తెలిపారు. ఇది చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రంలోని అర్హులందరినీ గుర్తించి లబ్ధి చేకూరుస్తామన్నారు. ఈనెల 11న సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందించాలని నిర్ణయించాము. ఈ నెల 12న హైదరాబాదులో లక్షలాది మంది మహిళలతో భారీ సభ నిర్వహించి వడ్డీ లేని రుణాలకు తిరిగి శ్రీకారం చుడుతున్నట్టు తెలిపారు. డ్వాక్రా మహిళలు చిన్న చిన్న వ్యాపారాలకి పరిమితం కాకుండా వారు పారిశ్రామిక వేత్తలు గా ఎదిగేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. రాష్ట్ర విభజన నాటికి మనది ధనిక రాష్ట్రము. కానీ గత పాలకులు ఇందిరా క్రాంతి పథం ని అట కెక్కించరని ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు జావిద్ , చింతకాని మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మడుపల్లి భాస్కర్ గౌడ్ కూరపాటి కిలారి మనోహర్ కిషోర్ యువజన కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య చేదనకు సాధన అవసరం - ఎమ్మెల్యే రాఘమయి

### -ఘనంగా చైతన్య టెక్నో స్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకలు





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్....**
సత్తుపల్లి గుడిపాడు రోడ్ లోని చైతన్య టెక్నో స్కూల్ 5 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ ఉప ముఖ్య మంత్రి ఆర్థిక శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని జాతీయ బి.సి. సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ నారయణవరపు శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష చేదనకు కృషి, పట్టుదల సాధన ముఖ్యమని అన్నారు.

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. మల్లు నందిని మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమున్న రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో రాణించాలని సూచించారు. స్థాపించిన అనతి కాలంలోనే 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత స్థానం లో నిలిపినందుకు ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ ని స్కూల్ మేనేజ్మెంట్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో (10 వ తరగతిలో) 10/10 జిపిఎ సాధించిన విద్యార్థులను వారి తల్లి దండ్రులను ఘనంగా సత్కరించి అభినందించారు. వార్షికోత్సవం సందర్భముగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ , డైరక్టర్లు ఆర్. సుజాత, ఆర్. రాకేష్, ఎం. రవికుమార్, జి. యేసు బాబు, వై. ఉష, ఆర్. రాధ, అధ్యాపక బృందం పాఠశాల విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం 'భట్టి'కి అడుగడుగునా జననీరాజనం

### -బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క









**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పూల తో, శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పలు గ్రామాల్లో బీటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ముందుగా లక్ష్మీపురం నుండి పాతర్లపాడు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తదుపరి ఆళ్ళపాడు గ్రామం నుండి గోవిందాపురం (ఏ) గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన పిమ్మట గోవిందాపురం ఏ గ్రామంలో నుండి మోటమర్రి వరకు నిర్మించ తలపెట్టిన బీటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కలకోట గ్రామం నుండి నారాయణపురం వరకు నిర్మించాల్సిన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసి కార్యక్రమాన్ని ముగించారు. అర్హులైన జర్నలిస్టులందరి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కేబినెట్ కమిటిలో ఇళ్ళ స్థలాలు , హెల్త్ కార్డులపై చర్చించి తగు నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని సీనియర్ పాత్రికేయులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , రెవిన్యూ, విద్యుత్, ఆర్ అండ్ బి శాఖలతో పాటు పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, టీపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కర్నాటి రామ కోటేశ్వం రావు, భుక్యా సైదా నాయక్, భాగం నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో పర్యటించి, రూ.4318.70 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు నుండి పాతర్లపాడు వరకు రూ. 700.00 లక్షలతో 5.30 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు, రాఘవాపురం నుండి అల్లీపురం వరకు రూ. 200 లక్షలతో 1.70 కి.మీ. రోడ్డు విస్తరణ పనులకు, రాఘవాపురం నుండి లచ్చగూడెం వరకు రూ. 280.00 లక్షలతో 3.00 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డుకు, రాఘవాపురం నుండి లచ్చగూడెం వరకు రూ. 320.00 లక్షలతో 2.50 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన, బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో రూ. 20.00 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనమును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆళ్లపాడు నుండి గోవిందాపురం వరకు రూ. 289.80 లక్షలతో 3.20 కి.మీ. మేర నిర్మించనున్న నూతన బి.టి. రోడ్డుకు, లక్ష్మీపురం నుండి పాతర్లపాడు వరకు రూ. 277.25 లక్షలతో 3.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి రోడ్డుకు, కలకోట నుండి నారాయణపురం వరకు రూ. 85.00 లక్షలతో 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి శంఖుస్థాపనల చేశారు. రూ. 422.15 లక్షలతో గోవిందాపురం నుండి మోటమర్రి వరకు 4.60 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు, రూ. 539.50 లక్షలతో ఆళ్లపాడు నుండి నారాయణపురం 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు, అనంతరం ముదిగొండ మండలం వనంవారి క్రిష్ణాపురం గ్రామంకు చేరుకొని గోకెనపల్లి వెంకటాపురం చిరుమర్రి వనంవారి క్రిష్ణాపురం జగన్నాదపురం ఆర్.అండ్.బి. రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంఖుస్థాపనలు చేశారు. రూ. 4318.70 లక్షల వ్యయంతో 44.10 కి.మీ. మేర నిర్మించనున్న బి.టి. రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం అన్ని మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి రవాణా వ్యవస్థను మెరుగుపర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. అనంతరం చింతకాని మండలంలో పాత్రికేయుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ. రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని సహచర మంత్రివర్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. నియోజవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ప్రతి నియోజకవర్గానికి ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మార్చి 12వ తేదీన మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం, సంక్షేమ పథకాలపై పాత్రికేయుల సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్యాంప్రసాద్, పంచాయితీరాజ్ ఎస్.ఈ. చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్.డి.ఓ. జి.గణేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ప్రతి తుమ్మల







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
స్థానిక స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఆదివారం సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ఆత్మీయ సమ్మేళనలో పాల్గొని, వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు సన్మానించారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలి

## - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లే ందుకు అధికారులు పనిచేయా లని రాష్ట్ర వ్యవసాయ, సహ కార, మార్కెటింగ్, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశిం చారు. ఆదివారం రఘునాథపాలెం మండల ఎంపీడీవో కార్యాల యంలో రఘునాథపాలెం మండల అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, రోడ్డు పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలన్నారు. మండలంలో భూముల సర్వేల కోసం రైతులు దరఖాస్తులు చేసుకుంటే సర్వేలు పూర్తి చేయాలన్నారు. జీరో కరెంటు బిల్లు కోసం ఎవరైనా అర్హులు ఉంటే వారికి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల పనుల ప్రతిపాదనలు ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ కి సమర్పించాలని సూచించారు. గతంలో మండలంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి అన్నారు.

ఈ సమావేశంలో రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన రంగనాధ్ దంపతులు





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఇటీవల వివాహ వేడుకతో ఒక్కటైన నూతన వధూవరులను వరంగల్ రేంజ్ డీఐజీ ఏవీ రంగనాధ్ దంపతులు ఆశీర్వదించారు. ప్రముఖ విద్యావేత్త, బీఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు గుండాల కృష్ణ కుమార్తె ధాత్రి వివాహం జరిగిన విషయం తెలిసిందే. కాగా వివాహ వేడుకకు హాజరు కాలేకపోయిన డీఐజీ రంగనాధ్ సతీసమేతంగా ఆదివారం ఖమ్మం వచ్చి కృష్ణ ఇంటికి వెళ్లారు. వివాహ వేడుక విశేషాల గురించి అడిగి తెలుసుకున్న వారు వధూవరులకు తమ ఆశీస్సులు అందించారు.

# తుమ్మల యుగంధర్‌ను కలిసిన ఆటో యూనియన్ నాయకులు



**ఖమ్మం (సూర్య బ్యూరో ):**
ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐ.ఎన్.టి.యు. సి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ యవనాయకులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ను కలిసి తమ సమస్యలను వివరించడం జరిగింది. ఖమ్మం నగరంలోని ఆటో అడ్డాలలో డ్రైవర్లు ఎదుర్కోంటున్న సమస్యలు పరిష్కరించాలని ,అదే విధంగా ట్రాఫిక్ పోలిసుల చలాన్లు ఆపాలని కోరారు అధే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఇందిరమ్మ ఇండ్ల పథకాలలో ఇండ్లు లేని ఆటో డ్రైవర్లలను గుర్తించి ఆటో డ్రైవర్లకు ఇండ్లు ఇవ్వాలని కోరారు సమస్యలపై సానుకూలంగా స్పందించిన తుమ్మల యుగంధర్ ఆటో డ్రైవర్ల సమస్యలపై గౌరవ మంత్రి తుమ్మల తో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని ఆటో కార్మికులకు ఎల్లవేళాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు,ఉపాధ్యక్షులు బొల్లిని నాగరాజు నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఉపాధ్యక్షులు గయాజ్ పాష, నగర కమిటీ సభ్యులు యం వెంకట్ నాయుడు ,గోపాల్ ,బాలకృష్ణ, నగేష్,జానీ, ఉమర్ , అడ్డా ప్రెసిడెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కూనంనేని ద్వారా ఆటో డ్రైవర్లకు లైసెన్స్ బ్యాడ్జీలు అందచేస్తాం

**-: ఆటో డ్రైవర్ల యూనియన్ సమావేశంలో షాబీర్ ఫాష వెల్లడి.**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )- పాల్వంచ అంబేద్కర్ ఆటో యూనియన్ సమావేశం స్థానిక వర్తక సంఘ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిధులుగా సి పి ఐ జిల్లా కార్యదర్శి %ంఎ% సాబీర్ పాషా, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, తెలంగాణ ఉద్యమకారుల వ్యవస్థపాక అధ్యక్షులు ఎస్ కె రషీద్, సి పి ఐ మండల కార్యదర్శి పూర్ణ, బండి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్, పేటేటి నరేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి పి ఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ సంఘమంతా సమైఖ్యంగా ఉండాలని, స్పెషల్ డ్రైవ్ ద్వారా స్థానిక శాసనసభ్యులు ద్వార లైసెన్సు, బ్యాడ్జీలు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ ఉచిత బస్సుల వలన ఆటో వారికి ఏమైనా నష్టం జరిగి ఉంటే దానికి ప్రత్యామ్నయంగా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుంది అని తెలిపారు. అనంతరం అతిధులను ఆటో యూనియన్ నాయకులు గౌస్, సందీప్, రాము ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల తో పాటు ఇందిరమ్మ ఇండ్లు తక్షణం నిర్మించాలి

**-ఇంకా అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి**
**-మున్సిపల్ 23 వ వార్డుకౌన్సిలర్ వై. శ్రీనివాసరెడ్డి**



కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-ఆదివారం 23వ వార్డు కూలీ లైన్లో ఇంటి స్థలాల లబ్ధిదారులతోటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాత కొత్తగూడెం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పేదలకు ఇచ్చినటువంటి ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు . అదేవిధంగా కాలనీ నిర్మాణంలో భాగంగా రోడ్లు, కాలువలు, మంచినీళ్లు, కరెంటు తదితర మౌలిక సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని గృహ నిర్మాణం రెవెన్యూ మినిస్టర్ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ కి, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు . ఇంకా వార్డుల్లో మిగిలిపోయిన అర్హులుగా గుర్తించి లాటరీలో రాని ఇంటి స్థలాలు లేని పేదలందరికీ స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిలువ నీడ కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వార్డు అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డిని వార్డు ప్రజలు పెద్దలు మహిళలు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, లబ్ధిదారులు, మహిళలు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చుంచుపల్లి ఎస్సై జి. ప్రవీణ్ కుమార్



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- చుంచుపల్లి పాల్వంచ నవభారత్ కేఎస్ఎం పెట్రోల్ బంక్ వద్ద అతివేగంతో వస్తున్న గుర్తు తెలియని కారు రోడ్డుపై ఉన్న ఎలక్ట్రికల్ స్తంభం ను అదుపుతప్పి గుద్దగా కారు బోల్తా పడి, స్తంభం విరిగి రోడ్డు మీద పడగా ట్రాఫిక్ మొత్తం జాం అవడంతో ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడింది. అదే రహదారిలో సీఎం బందోబస్తు కు వెళ్తున్న చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ స్పందించి కారు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, రోడ్డుపై పడి ఉన్న స్తంభాన్ని స్థానికుల సహకారంతో తీసివేసి వాహనాదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా దగ్గర ఉండి ట్రాఫిక్ మొత్తం క్లియర్ చేశారు. అక్కడ ఉన్న వాహనదారులు చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ ను అభినందించారు.

# బాలాజీ నగర్ లో ప్రమాదకరంగా రోడ్డు

**- వృద్ధులు, పిల్లలు, వాహనదారులు ప్రమాదానికి గురైన సంఘటనలు అనేకం**
**-ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదన్న ప్రజలు**



ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్,)- రోడ్డు వేశారు బాగానే ఉంది కానీ కాల్వపై సిమెంట్ బిల్ల వేసి లింకు కలవకపోవడంతో అటుగా వెళ్లే వాహనదారులు, వృద్ధులు, పిల్లలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ లో గత కొన్ని నెలల క్రితం ఈ రోడ్డు నిర్మాణం జరిగింది. కాలువపై బిల్ల వేయకుండా వదలడంతో అటుగా వచ్చే వాహనదారులు కాలువలో పడిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అంతేకాకుండా అనునిత్యం ఈ రోడ్డు గుండా కాలినడకన అనేకమంది పిల్లలు, వృద్దులు వెళ్తూ ఉంటారు. ఆదమరిచి నడిస్తేచాలు కాలువలో పడిపోవడం గ్యారంటీ. ఇటీవల ఈ కాలువలో పడిపోయి గాయాల పాలైన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. ఈ విషయమై బాలాజీ నగర్ చెందిన వాసులు అధికారులకు విన్నవించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని, సదరు కాంట్రాక్టర్ కూడా మధ్యలోనే రోడ్డు నిర్మాణాన్ని వదిలి వెళ్లారని ఆరోపిస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా నిర్మించిన రోడ్డును పూర్తిచేసి కాలువపై సిమెంటు బిల్ల వేయించాలని అక్కడ వాసులు కోరుతున్నారు.



# ఇచ్చిన హామీలను నెరవేర్చాలి -ఐ ఎఫ్ టి యూ

**-సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి**



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-భద్రాచలం పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించాలి. ఐఎఫ్టియు నేత పి సతీష్ కోరారు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న కాలంలో పాదయాత్రగా భద్రాచలం. ఇల్లందు. మణుగూరు పర్యటనకు వచ్చిన సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు మా ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఇఫ్ట్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ డిమాండ్ చేశారు. తెలంగాణలో 10 సంవత్సరాలుగా దగాబడుతున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ నేటి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఉన్నారు. ఈ హామీని నేడు భద్రాచలం పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వారి జీతాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచుతామని హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కి కాంట్రాక్ట్ కార్మికుల తరఫున విజ్ఞప్తి చేశారు . ఎంతో ఆశలతో ఎదురుచూస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా వారి జీతాల పెరుగుదలకు తగిన న్యాయం జరుగుద్దని ఆలోచిస్తున్నారు ఈ తరుణంలో మొదటిసారి జిల్లాకుసీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం వస్తున్న సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని వారి సమస్య లు పరిష్కరిస్తామని రేపు జరిగే కార్యక్రమంలో ప్రకటించాలని కోరారు .సింగరేణి పరివాహక ప్రాంతం కోల్బెల్టులో మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేల గెలిచారని వీరి గెలుపుకు కాంట్రాక్ట్ కార్మికుల ఓటు కూడా ఉందని రేవంత్ రెడ్డి గమనించాలని కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )- ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో సావిత్రిబాయి పూలే వర్ధంతి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళలకు చేసిన కృషిని వివరించారు 200 సంవత్సరాల క్రితం మహిళలకు చదువు నేర్పించాలని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర చదువు నేర్చుకుని ఆనాటి మహిళలకు చదువు నేర్పించారని అనేక పాఠశాలలను విద్యాలయాలను నెలకొల్పి అనేకమంది నీ విద్యావంతులను చేశారని విద్య వ్యాప్తికి వారు చేసిన కృషి ఈనాటికి ఆదర్శనీయమని కొనియాడారు తన చివరి రోజులలో పేదవారికి వైద్యం చేస్తూ అనారోగ్యంతో కన్నుమూశారని వివరించారు భారతదేశపు మొదటి చదువులమ్మని వారి ఆదర్శంతో మహిళలు మరింత విద్యాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు

**-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు జిల్లా పర్యటనలో భాగంగా అధికారులందరూ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి కలెక్టరేట్ కి రావద్దని ఈ సందర్భంగా కోరారు.

# నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ

**-ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు ప్రాంతానికి చెందిన సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల, సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావస పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ జిఎం జాన్ ఆనంద్ తెలిపారు. సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ %ఃడ%ఎంటర్ ప్రేన్యూర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. ఇందులో కాస్మోరాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తులు కోవాలని అన్నారు. కాస్మోటాలజీ కోర్సుకు ఇలాంటి విద్యా అర్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, 10వ తరగతి పాస్ అయి ఉండాలని ఒక్కొక్క బ్యాచ్ కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఇల్లందు ఏరియాకు చెందిన 18 నుండి 42 వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 15లోపు దరఖాస్తులు చేసుకొవాలని కోరారు. ప్రింట్ తీసుకున్న కాపీ, సర్టిఫికెట్స్, ఇల్లందు ఏరియా ఎంపీటీసీ కార్యాలయం నందు సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇల్లందు ఏరియా పరిసరాలు ప్రాంతాల యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జాన్ ఆనంద్ తెలిపారు. శిక్షణ కాలంలో ఎలాంటి జీతభత్యాలు చెల్లించబడవనీ, శిక్షణకాలంలో ఎటువంటి గాయాలు తగిలినా, ప్రమాదం జరిగినా సింగరేణి ద్వారా నష్టపరిహారం ఇవ్వబడదని, అలాగే శిక్షణ తర్వాత సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు క్లైమ్ చేయమని బాండ్ సిద్ధపరిచి, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లో పూర్తి వివరాలుతో కూడిన దరఖాస్తు తో పాటు జత చేసి పంపాలనీ అన్నారు.

# కమ్మ సంఘం సేవ సమితి అధ్యక్షుడుగా బిక్కసాని



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కమ్మ సేవ సమితి సమావేశం ఆదివారం కొత్తగూడెంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన అధ్యక్షుడు గా బిక్కసాని నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిక్కసాని ఏకగ్రీవ ఎన్నికపట్ల కమ్మ సేవ సమితి సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు .

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )- పాల్వంచ మండల పరిధిలోని కేశవాపురం , జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండి ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించి అన్నప్రాశన, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం,చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్ను ఉచిత పులిహోర ,ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రెజనీకుమారి ఆదేశాలు మేరకు దేవస్థాన ధర్మకర్తలమండలి అధ్యక్షులు మహిపతి రామలింగం ,సభ్యులు సందుపట్ల శ్రీనివాసరెడ్డి,గంధం వెంగళరావు,చింతా నాగరాజు,సంకా వెంకటరామారావు గార్లు భక్తులకు అవసర ఏర్పాట్లను పర్యవేక్షించారు .



# మార్షల్ ఆర్ట్స్ తో క్రమశిక్షణ అలవడుతుంది - టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )- మార్షల్ ఆర్ట్స్ తో విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని టీపీసీసీ సభ్యులు, ఓలంపిక్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు నాగా సీతారాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో కరాటే మాస్టర్ మొగిలి ఆధ్వర్యంలో ఏర్పాటు ఏర్పాటు చేసిన 13 అంతర్రాష్ట్ర మార్షల్ ఆర్ట్స్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలి కాలంలో జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో రాణించడం అభినందనీయమన్నారు. ప్రతి పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నేటి పరిస్థితులలో బాలికలు, మహిళలు శిక్షణ పొందాల్సిన అవసరం ఉందన్నారు. పోటీల్లో వివిధ ప్రాంతాల క్రీడాకారులు పాల్గొని వివిధ అంశాల్లో ప్రతిభచాటారు. నిర్వాహకులు నాగా సీతారాములుకు శాలువా కప్పి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కరాటే మొగిలి, సీనియర్ జర్నలిస్ట్ సిమకుర్తి రామకృష్ణ, కాకటి బాబు, అంబేద్కర్ ఐటిఐ వెనిల్ కుమార్, ఉపాధ్యాయులు మద్దెల శివ కుమార్, పూనెం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ పునఃనిర్మాణమునకు విరాళములు

పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )- శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో త్వరలో చేపట్టబోయే పునఃనిర్మాణములకు పాల్వంచ, గాంధీనగర్ కు చెందిన అమ్మవారి భక్తులు బంక రాము కుమారి దంపతులు రూ.5,016/- లను విరాళముగా అందచేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేయటం జరిగింది.

